www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 259 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8సోమవారండిసెంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| 6 Volume : 13 | Issue : 259 | Rangareddy | Editor : Yela.Purushotham | 8, Monday, December, 2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 43వ రోజు నిత్యాఅన్నదానం, పడిపూజ

**• అన్నదాత , పడిపూజ ప్రభులు , హరి శ్రీదేవి, విజయ్ భాస్కర్, చెన్న గోటి సతీష్ వేద శ్రీ, చిన్న పాగా జై ఆదిత్య కుటుంబ సభ్యులు, దంపతులు**



మన్సూరాబాద్, డిసెంబర్ 7, (నగరనిజం) మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

## రాష్ట్రస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలో రాయికల్ విద్యార్థులు బొమ్మ కంటి రుగ్వేద్ , శ్రీయాన్ లకు పథకాలు



రాయికల్ డిసెంబర్ 07 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన విద్యార్థులు బొమ్మ కంటి రుగ్వేద్, బొమ్మ కంటి శ్రీ యాన్ లు వేములవాడ పట్టణంలో వీరా కొంగుపు అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన మొదటి రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే -2025 పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచారు. 6 వ తరగతి చదువుతున్న రుగ్వేద్ బంగారు పతకం(గోల్డ్), శ్రీయాన్ వెండి పతకం(సిల్వర్) సాధించారు.

## కార్మికుల హక్కుల కోసం పని చేసినా కార్మిక నేత బోయిని రమేష్ ని మల్లేపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నుకుందాం: ప్రజా హక్కుల నేత మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు





సంగారెడ్డి డిసెంబర్ 7 (నగరనిజం న్యూస్ ): గతా నాలుగు పర్యాలు గా మల్లేపల్లి గ్రామ పరిశ్రమిక ప్రాంతంలో, సంఘటిత,అసంఘటిత,పేదల ,పక్షాన నిలిచి కార్మిక కనీస హక్కులు, కనిసవేతనలు, కార్మికుల కనీస సౌకర్యాల కోసం కార్మికుల కోసం ,జిల్లా కలెక్టర్ ముందు వందలాది మందితో ధర్నాలు చేసి కార్మిక హక్కులు సాధించిన చరిత్ర బోయి నీ రమేష్ గారికి ఉంది అని,మృదు స్వభావి,స్నేహశీలి,కార్మిక పక్షపాతి బో యి నీ రమేష్ గారిని మల్లె పల్లి గ్రామ సర్పంచిగా గెలిపించాలని ప్రజా హక్కుల నేత మల్లేపల్లి ప్రభాకర్ మల్లేపల్లి గ్రామంలో జరిగినా ముఖ్య లా సమావేశంలో కోరారు.ఆయన మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో డబ్బే రాజ్యమేలుతున్నారు,మందు, బీర్,బిర్యానీ లు పంచుతూ ,డబ్బు రాజకీయాలు చేస్తూ న్నారని వీరి పట్లా,కూలీలు,పేదలు,కార్మికులు,అప్రమతంగా ఉండాలన్నారు ,డబ్బులు ఏరా వేసి ప్రజా ఓట్లతో కోట్లకు సంపాదించినవారు ఉన్నారనివీరు ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు వారి ఆస్తులు పెంచుకోవడం తప్పా, డబ్బు,మద్యం,దోపిడి ,రాజకీయాలకు , కార్మికులు,యువత,మహిళలు, వీటిని బహిష్కరించి, నిస్వార్ధ రాజకీయాలను స్వాగతెంచల్లారు ,నిస్వార్ధ పరుడు,ప్రస్తుత కార్మికుడు,కార్మిక నాయకుడు ఎల్లవేళల ప్రజల పక్షాన నిలిచే బో యి నీ రమేష్ గారిని మల్లేపల్లి గ్రామ సర్పంచిగా గెలిపించుకొని గ్రామం లో నీ సమస్యలు,కంపెనీలో ఉద్యోగాలు,కులమతాలకు అతీతంగా గ్రామ అబివృద్ధి కొరకు పాటు పాడే బో యి నీ రమేష్ గారిని మల్లేపల్లి సర్పంచిగా గెలిపించుకొని గ్రామ,ప్రజా,యువత ఉద్యోగాలు, రమేష్ గారిని గెల్పించుకొని సాధించుకుందామని మల్లేపల్లి ప్రభాకర్ కోరారుఈ కార్యక్రమంలో మల్లేపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థి బో ఈ నీ రమేష్, ముస్లిం సంక్షమ సంఘం నాయకుడు సవారీ అలీబాబా,రమేష్, ఆకుల పండు,రాములు,కిషన్,రవి, ప్రసాద్ ,తదితరాలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్: చిదంబ్ టైక్వాండో అకాడమీ విజయాలు

**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 7:యాప్రాల్ డి వై ఆర్ గార్డెన్స్ లో జరిగిన టైక్వాండో పరీక్షలకు 262 మందికి పైగా విద్యార్థులు పాల్గొనడం చిదంబ్ టైక్వాండో అకాడమీ కృషికి నిదర్శనం అని విద్యార్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షకుడు నందకిషోర్ మాస్టర్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమకు అందుతున్న శిక్షణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మాస్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తామని విద్యార్థులు చెప్పారు.చిదంబ్ టైక్వాండో అకాడమీ స్థాపకుడు ప్రవీణ్ కుమార్ సూచనలతో అకాడమీ అభివృద్ధి చెందుతూ ఎన్నో ప్రతిభావంతులను తీర్చిదిద్దుతున్నది.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పిల్లల్లో ధైర్యం, క్రమశిక్షణ పెంపొందించడంలో టైక్వాండో కీలక పాత్ర పోషిస్తున్నదని అభిప్రాయపడ్డారు.జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో మరింత ప్రతిభ కనబరిచి ప్రాంతానికి మంచి పేరును తీసుకురావాలంటూ నిర్వాహకులు విద్యార్థులను ప్రోత్సహించారు.**







# నగరనిజం
# జిల్లా అనుబంధం

## పెద్ద మందడి మండలంలో వివిధ గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న

**• కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మెజార్టీతో గెలిపించండి అభివృద్ధి కి ప్రత్యేక చొరవ తీసుకుంటా హామీ**

**• ఎమ్మెల్యే మేఘ రెడ్డి**





వనపర్తి జిల్లా: నగర నిజం డిసెంబర్ 7(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండలంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు మణిగిల్ల, జగత్ పల్లి ,పెద్దమందడి, మోజెర్ల ,వెల్టూర్ ,అల్వాల, అమ్మపల్లి, స్కూల్ తండా, వీరాయపల్లి, చీకరు చెట్టు తండా, చిన్నమందడి, దొడగుంటపల్లి పామిరెడ్డిపల్లి, గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేపట్టారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో, నృత్యాలు చేస్తూ మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు ప్రచార కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో భారీ ర్యాలీలు నిర్వహించి ఆయా గ్రామాలలో కాంగ్రెస్ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు సూచించారు మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నే అధికారంలో ఉంటుందని ఇప్పుడు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రతిపక్షాల అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసిన నిరుపయోగా అవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మాత్రమే మీ విలువైన ఓటును వేయాలని ఎమ్మెల్యే సూచించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాలలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు మహిళలకు ఆర్టీసీ ప్రయాణం మహిళలకు వడ్డీ లేని రుణాలు రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ వరి ధాన్యం కొనుగోలు మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టీసీ బస్సుల కొనుగోలు విద్యా, వైద్యం, లాంటి అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని గ్రామాలలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అడుగున అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు,పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయన్నారుబి ఆర్ ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో గ్రామాలను పూర్తిగా దోచుకున్నారని మళ్లీ ఇప్పుడు అవకాశం ఇస్తే మన ఇండ్లలో ఉన్న సొత్తున సైతం దోసుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు,గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ వారికి ఎక్కడ అవకాశం ఇవ్వొద్దని ఏమాత్రం అవకాశం ఇచ్చిన గ్రామాలను అభివృద్ధి ఆగిపోతుందని ఆయన సూచించారు,ఎమ్మెల్యేగా నేను ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఎంపీగా మల్లు రవి మరో 10 ఏళ్ళు ఉంటామని ప్రస్తుతం గ్రామ సర్పంచులు ఇతర పార్టీల వాళ్లు గెలిస్తే ఆ గ్రామాలకు ఒరిగేదేమీ లేదని అభివృద్ధి ఆగిపోతుంది తప్ప ఉపయోగముండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రస్తుతం కొనసాగుతున్న గ్రామ సర్పంచి ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన సూచించారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి వేణుగోపాలకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ వల్లే అభివృద్ధి సాధ్యమని బి ఆర్ ఎస్ పార్టీ విడి భారీగా చేరికలు

**• కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి వాకిటి శ్రీహరి**





**నారాయణపేట జిల్లా: నగర నిజం డిసెంబర్ 7(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) మక్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం ఆదివారం నాడు గోలపల్లి గ్రామం నుండి బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గాన్ని మంత్రి శ్రీహరి అభివృద్ధి చేస్తున్నారని, ఈ అభివృద్ధిలో తాము పాలుపంచుకోవడానికి వాకిటి శ్రీహరి కి అండగా నిలబడడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. మక్తల్ మంత్రి నివాసం క్యాంపు కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు వాకిటి శ్రీహరి . మండల నాయకుడు సూర్య కుమార్ ఆధ్వర్యంలో భారీ చేరికలు.**

# ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా - కుక్కల ఇందిర

- కవ్వగూడ లో జోరుగా కుక్కల ఇందిరమ్మ ఈశ్వరయ్య ఎన్నికల ప్రచారం




రాజేంద్రనగర్,డిసెంబర్7(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ మండలం లోని కవ్వగూడ సర్పంచ్ గా తనను గెలిపించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కుక్కల ఇందిరా ఈశ్వరయ్య ప్రకటించారు. కవ్వగూడ సర్పంచ్ స్థలానికి ఒక మహిళగా తనను ఆశీర్వదించాలని ఆమె గ్రామస్తులను వేడుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కవ్వగూడ సర్పంచ్ స్థానం ఈసారి బీసీ మహిళకు రిజర్వ్ అయింది. ఈ నేపథ్యంలో కవ్వగూడ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు కుక్కల బాలు ముదిరాజ్ సర్పంచ్ స్థానానికి తన తల్లి కుక్కల ఇందిర ఈశ్వరయ్య ను సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయించారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తున్న కుక్కల ఇందిర ఈశ్వరయ్య కుటుంబ సభ్యులతో పాటు అభిమానులతో కలిసి ఆదివారంనాడు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని పలు బస్తీల్లో పర్యటించిన ఇందిర ఈశ్వరయ్య.... ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఒక మహిళగా తనను ఆశీర్వదించి సర్పంచ్ స్థానానికి ఎన్నుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే ఐదేళ్లు ప్రజలకు సేవ చేస్తానని, కవ్వగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కుక్కల ఇందిర ఈశ్వరయ్య ప్రజలకు భరోసా ఇచ్చారు.మా తల్లిని సర్పంచ్ గా ఆశీర్వదించండి –కుక్కల బాలు ముదిరాజ్ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన తల్లి కుక్కల ఇందిర ఈశ్వరయ్య ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకొని ఆశీర్వదించాలని ఆమె తనయుడు, బీజేపీ యువ నేత కుక్కల బాలు ముదిరాజ్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందిర ఈశ్వరయ్య ను సర్పంచ్ గా గెలిపిస్తే కవ్వకూడ గ్రామంలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని బాలు ముదిరాజ్ భరోసా ఇచ్చారు.

# ‘వి 4 ఈవెంట్స్ 2025’ ఫెస్ట్‌కు నాగోల్‌లో భారీ స్పందన

- విశిష్ట జువెలర్స్ చైర్మన్ పాలబట్ల ఆనంద్ బాబు ఆధ్వర్యంలో తంబోలా గేమ్ విజేతలకు సిల్వర్ అండ్ గోల్డ్ బహుమతులు అందజేత





ఎల్బీనగర్, డిసెంబర్ 7, (నగర నిజం): నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ‘వి 4 ఈవెంట్స్ 2025’ ఫ్యాషన్, ఫుడ్, ఫన్ ఫెస్టివల్‌కు ప్రజలు భారీగా హాజరవుతున్నారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ వేడుకలో చివరి రోజున 140 కి పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి, పిండి శిరీష రెడ్డి, కొత్త కాపు శశిరేఖ రెడ్డి తెలిపారు. కిడ్స్ జోన్, ఫుడ్ స్టాల్స్, లక్కీ డ్రాలో సిల్వర్ కాయిన్స్, హోమ్ అప్లయెన్సెస్ వంటి బహుమతులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఇవాళ ప్రత్యేక ఆకర్షణగా ‘విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్’ చైర్మన్ పాలబట్ల ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన తంబోలా గేమ్‌లో గెలిచిన 10 మంది కస్టమర్లకు సిల్వర్, గోల్డ్ కాయిన్స్‌తో పాటు ప్రత్యేక గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకురాలు ఉప్పల రాజ్యలక్ష్మి, మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఫెస్టివల్‌ను విజయవంతం చేశారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గం లో పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొననున్న

- ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్
- ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి : నగర నిజం డిసెంబర్ 7(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కల్వకుర్తి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం వివరాలు తుర్కలపల్లి గ్రామం (7 ఉదయం 8:30 ఎల్లికట్ట గ్రామం (9 ఉదయం – 11 జిల్లెళ్ళ గ్రామం(11:30 ఉదయం– 1 గుండూరు గ్రామం (5 సాయంత్రం – 6:30 పంజుగుల్ గ్రామం 7 సాయంత్రం 8:30 ఈ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,,ఉప్పల వెంకటేష్ అభిమానులు ప్రచారం పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు

# టీజీఐసీ భూముల్లో అక్రమ మట్టి రవాణా అలజడి

- అధికారి పర్యవేక్షణ లోపంతో మట్టి మాఫియా దూకుడు
- జెసిబి ట్రాక్టర్లతో బహిరంగంగా మట్టి దోపిడీ
- అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థుల ఆగ్రహం
- భూమి రక్షణలో టీజీఐసీ విఫలయిగ్రామస్తుల తీవ్ర విమర్శలు



మెదక్ బ్యూరో : నగర నిజం : మనోహరాబాద్:మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులోని ఇండస్ట్రియల్ ఏరియాలో టీజీఐసీ అధికారులు పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని మట్టి మాఫియా రాజ్యం నడుస్తోంది. టీజీఐసీ పరిశ్రమలకు కేటాయించిన భూముల నుంచి జెసిబీతో మట్టిని తీసి, ట్రాక్టర్లలో అక్రమంగా రవాణా చేస్తున్న దృశ్యాలు కెమెరాలో నమోదయ్యాయి.పరిశ్రమలకు కేటాయించిన ప్రభుత్వ భూముల్లో ఇలా బహిరంగంగా మట్టి దోపిడీ ఎలా జరుగుతుందంటూ గ్రామస్థులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని ట్రాక్టర్లు, జెసిబీలను సీజ్ చేసి, అక్రమ రవాణాలో పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# బ్రాహ్మణపల్లి పంచాయతీలో ఎల్. రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అట్టహాసం

- మూడు గ్రామాల ప్రజల సంబరాల్లో కేంద్రబిందువైన బీసీ నాయకుడు ఎల్. రమేష్ గౌడ్
- పాత పాలన జ్ఞాపకాలు సమస్యలను వెల్లగక్కిన గ్రామస్తులు
- స్వార్థపూరిత నాయకత్వంపై గ్రామస్తుల క్లారిటీ ఆరోపణలు
- గ్రామంలో మురికివాడుడ్రైనేజీ, లైట్లు, రోడ్లు దెబ్బతిన్నాయని ప్రజల వేదన
- గ్రామీణ ఉపాధి, నల్లబిల్లు, టాక్సీ బిల్లులపై ప్రజల ఆగ్రహం




మెదక్ బ్యూరో :నగర నిజం: బ్రాహ్మణపల్లి పంచాయతీలో ఎల్. రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగామెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో మాజీ వార్డు సభ్యుడు, మాజీ రైతు సమితి అధ్యక్షుడు, బీసీ నాయకుడు మరియు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎల్. రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను మూడు గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా, మహిళలు సహా గ్రామస్థులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి హాజరైన ప్రజలు తమ సమస్యలను నాయకుడితో పంచుకోగా, పూర్వ గ్రామపాలనలో ఉన్న అనుబంధాలు, అప్పటి వార్డు నంబర్ సర్పంచ్ నాయకత్వం గుర్తుచేసుకున్నారు. ఆ కాలంలో గ్రామ అభివృద్ధికి జరిగిన పనులను పలువురు ప్రస్తావించారు.అయితే, కొంతమంది గ్రామస్తులు గతంలో కొందరు స్థానిక నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం టీఆర్ఎస్ ప్రభుత్వంలోని కీలక నేతలతో చేతులు కలిపి, గ్రామ ఆదాయాన్ని తూప్రాన్ ఖజానాకు మళ్లించారని ఆరోపించారు. దీని కారణంగా గ్రామస్థులకు గ్రామీణ ఉపాధి పథకాలు, నల్ల బిల్లు, టాక్సీ బిల్లులు వంటి సదుపాయాలు అందలేదని ప్రజలు తెలిపారు.అంతేకాకుండా, గ్రామంలోని మురికివాడల్లో డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్లు, రోడ్ల పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. “వీటికంటే తండాలు బాగున్నాయి” అని ప్రజలు వ్యాఖ్యానించారు.గ్రామ ప్రజల సమస్యలను వినిన ఎల్. రమేష్ గౌడ్ త్వరలోనే ప్రజా సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

# గూడూర్ అభివృద్ధి కోసం దయానంద్ గెలిపించండి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం) :కాంగ్రెస్ పార్టీ తరపున గూడూర్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉప్పల దయానంద్ గుప్తాను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. కొత్తూర్ మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో దయానంద్ గుప్తా మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,“గూడూర్ నాకు ప్రత్యేకమైన గ్రామం. ఒక అవకాశం ఇవ్వండి, గ్రామ రూపురేఖలు పూర్తిగా మార్చేస్తా. అధికారంలో మన ప్రభుత్వం ఉంది, కాబట్టి మన అభ్యర్థి గెలిస్తే గ్రామం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది” అని తెలిపారు.గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి దయానంద్ గుప్తాను విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడలో అశోక్ కు ప్రజాభిమానం ప్రచారంలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్ ముదిరాజ్



షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం):నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ కు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది. అశోక్ అభ్యర్థిత్వానికి మద్దతుగా ఆదివారం పి.ఎస్.సి.ఎస్ మాజీ చైర్మన్ మామిళ్ల విట్టల్ నేతృత్వంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా విట్టల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అశోక్ వంటి నాయకులు ముందుకు రావడం గ్రామానికి శుభసూచకమని అభిప్రాయపడ్డారు. ప్రజలు అశోక్ ను విశ్వసిస్తూ భారీగా మద్దతు తెలుపుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ ను విజయం సాధింపజేయాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# చేగూర్‌లో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుర్తు కత్తెర గుర్తుకు ఓటేద్దాం బంటారం మల్లేష్ గౌడ్ గెలిపిద్దాం

- ఏడో వార్డు నెంబర్ అభ్యర్థి గుర్తు స్టూల్ గుర్తుకు ఓటేద్దాం పెబ్బే శేఖర్ గెలిపిద్దాం



షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం) :నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా బంటారం మల్లేష్ గౌడ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతోంది.ఈ సందర్భంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోష పాల్గొని గ్రామ ప్రజలను కలుసుకున్నారు. మల్లేష్ గౌడ్‌కు అవకాశం ఇవ్వాలని, గ్రామాభివృద్ధి దిశగా పనిచేసే నాయకుడిగా ఆయనను ప్రజలు నమ్ముతున్నారనే విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో దృష్టి పెట్టగలిగేది మల్లేష్ గౌడ్ మాత్రమేనని నాయకులు పేర్కొన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందిందని మండిపాటు..!!

- దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది..
- ఇప్పుడు ఆ 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసింది..
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టడానికి గ్రామ పంచాయతీ ఎన్నికలే పునాది..
- బీఆర్ఎస్ పార్టీకి ఏడ మంచిపేరు వస్తదో అని చెప్పి తాండూరుకు నా హయాంలో మంజూరైన నిధులను కూడా మళ్లించారు..
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని యాలాల మండలం ముద్దాయిపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంగ ఉమారాణి తరపున ఆదివారం రోజు సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని దుయ్యబట్టారు. దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది..బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ముద్దాయిపేట్ గ్రామ అభివృద్ధికి కృషి చేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ముద్దాయిపేట్ గ్రామ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# చేగూరులో గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుర్తు బ్యాట్ గుర్తు ప్రచారం జోరు

- ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,





షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం) : నందిగామ మండలం చేగూరు రెడ్డి కాలనీలో సర్పంచ్ అభ్యర్థి మంకాల శ్రీశైలం కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ "నా ఎమ్మెల్యే పదవి ప్రజల కంకితం" అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే, నిజాయితీ గల నాయకుడిగా మంకాల శ్రీశైలం నిరూపించుకున్నారని పేర్కొన్నారు. "విద్యావంతుడు.. గుణవంతుడు.. బుద్ధిమంతుడు.. పనిమంతుడు మంకాల శ్రీశైలం ను గెలిపించండి. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి" అంటూ ప్రజలను కోరారు. అలాగే "రెండు సార్లు సర్పంచ్ గా పోటీ చేసి ఆగని నాయకుడు శ్రీశైలం. అతనికి నేనున్నా.. నిధులు తెప్పిస్తా.. పనులు చేయిస్తా.. మాట తప్పను, మడిమ తిప్పను" అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మంకాల శ్రీశైలం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, గ్రామ ప్రజల మద్దతుతో ఇచ్చిన మాటలను తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. "ఆదరించి, దీవించి బ్యాట్ గుర్తుకు ఓటేయండి" అని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఏం. శివశంకర్ గౌడ్, ప్రియాంక గౌడ్, కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య, రాజశేఖర్, ఎం. అంజుమ్ గౌడ్, ఎం. శ్రీనివాస్ గౌడ్, ఆవులమంద శివ, జాలగూడెం రాజు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్, కందివనం, పీర్లగూడలో గ్రామ సర్పంచ్లకు మద్దతుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రచారం



షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం) :గతంలో బీఆర్ఎస్ పాలనలో పల్లెలు ప్రగతి పథంలో నడిచినా.. కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత గ్రామాలు అధోగతి వైపు నడుస్తున్నాయని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విమర్శించారు. ఫరూక్ నగర్ మండలంలోని రాయికల్, కందివనం, పీర్లగూడ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన స్థానిక అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. పీర్లగూడలో అంజయ్య యాదవ్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, సాగునీరు, అభివృద్ధి, సంక్షేమం అన్నీ సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. రైతు భరోసా, రైతు బీమా, వృద్ధులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ వంటి పథకాలు కోట్ల మంది ప్రజలకు అండగా నిలిచాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పినా ఒకటి కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతు భరోసా నిలిచిపోయి, అభివృద్ధి పనులు స్థంభించిపోయాయని ఆరోపించారు. స్థానికంగా పోటీ చేస్తున్న పీర్లగూడ అభ్యర్థి కుర్షీద్ బేగం, కందివనం అభ్యర్థి జెమినీ భాయ్, రాయికల్ అభ్యర్థి మామిడిపల్లి సురేఖలకు తన మద్దతు ప్రకటించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాభివృద్ధి బాధ్యతగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కత్తెర గుర్తుకు ఓటు వేసి వెంకట్ రెడ్డిని గెలిపించండి





గజ్వేల్ మండలం, డిసెంబర్,7,(నగర నిజం): దిలాల్ పూర్ గ్రామ స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెంకట్ రెడ్డిని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాపై నమ్మకంతో అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో భారీ ర్యాలీ నిర్వహిస్తూ గ్రామంలో పలు వార్డులలో ప్రచారం చేస్తూ అతని యొక్క గుర్తు కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని నినాదాలు చేస్తూ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామం యొక్క అభివృద్ధి కై ముందుండి ప్రజాసేవలో తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు నాపై నమ్మకంతో, మా యొక్క వార్డు సభ్యులను వారి గుర్తులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని గ్రామ ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అభివృద్ధి నా హామీ

- గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంకంటి మంజుల రెడ్డి



షాద్‌నగర్, 7 డిసెంబర్ (నగర నిజం):మేకగూడ గ్రామంలో అద్భుతమైన అభివృద్ధి చేసి చూపేందుకు నాకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంకంటి మంజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు నందిగామ మండలంలోని మేకగూడ, సంగిగూడ, ధర్మయ్య తండా, కోల్ బాయ్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలతో సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమకు గ్రామ పెద్దల ఆశీస్సులు, యువత మద్దతు, మహిళల నమ్మకం ఉన్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పనిచేస్తానని భరోసా ఇచ్చారు. "గ్రామంలో పెద్ద పరిశ్రమలు వస్తున్న తరుణంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా మొదటి బాధ్యత. మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా. గ్రామాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమ పంచాయతీగా తీర్చిదిద్దడం నా లక్ష్యం" అంటూ మంజుల రెడ్డి తెలిపారు. అలాగే వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తుల విశ్వాసమే నా బలం

గ్రామస్థుల ఆశీస్సులతోనే పిఏసీఎస్ చైర్మన్ పదవికి గెలిచానని గుర్తుచేసిన ఆమె, "మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెండున్నర కోట్ల రూపాయల నిధులు తెచ్చి సహకార బ్యాంకు, రైతులకు స్టోరేజ్ గోదాం ఏర్పాటు చేశాను. రైతులకు సేవ చేయడం నా గౌరవం" అన్నారు. చివరిగా, గ్రామ ప్రగతికి ఓటు అత్యంత మూల్యం కలిగినదని గుర్తు చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# పుట్టినరోజు సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటిన కార్యక్రమం



మర్కుక్ మండలం, డిసెంబర్,7,(నగర నిజం): మాజీ రాజ్యసభ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ రావు జన్మదిన సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటిన సంతోష్ రావు. ఈ కార్యక్రమంలో హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ చెప్యాల రాజేశ్వర్ రావు, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువ అధ్యక్షుడు జుబేర్ పాషా, మాజీ ఎంపీటీసీ దుంభాల లింగారెడ్డి, హరిత సేన గజ్వేల్ మండల కోర్డినేటర్ బిఆర్ఎస్వి ఉప అధ్యక్షులు రాచకొండ మహేష్, తదితరులు పాల్గొన్నారు..

# నేడు ఖిల్లా ఘణపుర మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను బలపరిచిన- గెలుపే లక్ష్యంగా

ప్రచారంలో పాల్గొననున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా : నగర నిజం డిసెంబర్ 7(ఎర్రమన్ను బాలరాజు) వనపర్తి నియోజకవర్గం స్థానిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు ఎమ్మెల్యే ఖిల్లా ఘణపురం మండలంలో పర్యటించనున్నారు ఉదయం 10:00 గంటలకు దొంతికుంటతండా ఉదయం 11 గంటలకు మానాజీపేట్ 12 గంటలకు గట్టుకడిపల్లి మధ్యాహ్నం 12:30 గంటలకు ఆగారం మధ్యాహ్న 1 గంటలకు వెంకటాంపల్లి మధ్యాహ్నం 2 గంటలకు మల్కిమియన్పల్లి మధ్యాహ్నం 2: 30 గంటలకు సల్కెకెలాపూర్ మధ్యాహ్నం 3 గంటలకు మామిడిమడ తాండలు మధ్యాహ్నం 3 :30 గంటలకు పర్వతాపూర్ సాయంకాలం 4 గంటలకు ఖిల్లా ఘణపురం సాయంత్రం 5 గంటలకు షాపూర్ తండాలు గార్లబండ తండా ఆముదం బండ తండాలు కావున ఇట్టి కార్యక్రమానికి ఖిల్లా ఘణపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు, యువకులు, పార్టీ శ్రేణులు, పెద్దలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు

# ఏఎస్ జీఎంకే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

- మానవ సేవనే మాధవ సేవ..
- ఏఎస్ జిఎంకే చారిటబుల్ ట్రస్ట్
- చైర్మన్ ముజీబ్ ఖాన్







నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7::: విద్య, స్కిల్ డెవలప్మెంట్ తదితర రంగాలలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఏఎస్ జిఎంకే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముజీబ్ ఖాన్ అన్నారు. ఆదివారం ఏఎస్ జిఎంకే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, మెహేంది, కంప్యూటర్, కుట్టు మిషన్స్, సర్టిఫికెట్స్, తదితర రంగాలలో శిక్షణ ఇచ్చి వారి భవితకు బంగారు బాటలు వేస్తున్నారు. మరి కొంతమంది ఏఎస్జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడంతో యువకులు విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను మెలకువలను విద్యార్థులు సమావేశంలో ప్రస్తావించారు. మానవసేవయే మాధవసేవా అని చైర్మన్ ముజిబ్ ఖాన్ అన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇటువంటి సేవ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాత తాండూర్ లో కూడా విద్యార్థులకు, మహిళలకు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు ఫౌండర్, ఏ ఎస్ జి ఎమ్ కే చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముజిబ్ ఖాన్ ని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోమౌలానా హాఫిజ్ మొసిన్, ఖాసీం అలీ, అబ్దుల్ రావుఫ్.. కమల్ అక్టర్, మతిన్, పురుషోత్తం రావు, ముదసర్, మాజీ ఉర్దూ ఘర్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# బండి భాగ్యలక్ష్మి దశదినకర్మలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్, 7 ,(నగరనిజం): పోతారెడ్డి పేట గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీతా పారిశ్రమిక సంఘం మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ బండి నర్సా గౌడ్ సతీమణి బండి భాగ్యలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమం సోమవారం



నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బండి భాగ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బండి నర్సా గౌడ్ కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మెర సంయుక్త శ్రీధర్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు పెరిక మధు, పోతారం అనసూయ ప్రతాప్, టీపీసీసీ లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు ఎల్లన్న గారి కొండల్ రెడ్డి, కూడవల్లి దేవస్థానం డైరెక్టర్ పుద్ధోజి ప్రభాకర్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎర్రోళ్ల స్వప్న బాలు, సతీష్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బ్యాగరి నవీన్, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కోరంపల్లి యాదవ రెడ్డి, కటికే అశోక్, దేవర మైపాల్, బొమ్మరపు ఎల్లం తదితరులుపాల్గొంటున్నారు.

# కత్తెర గుర్తుకు ఘన విజయమే లక్ష్యం: పుట్ట వాణి వీరేష్ ప్రచారం హైలెట్.

- విరాట్ ర్యాలీతో ఇంటింటా ప్రచారయిపోటారం లో పుట్ట వాణి వీరేష్ కు ప్రజాభిమాన వెల్లువ.
- బసౌకర్యాలు, వీధిదీపాల అభివృద్ధి సేవల ఆధారంగా మద్దతు పెరుగుతున్న పుట్ట వాణి వీరేష్.



మెదక్ బ్యూరో : నగర నిజం: మనోహరాబాద్: పోతారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పుట్ట వాణి వీరేష్. ఆదివారం సాయంత్రం సుమారు 500 మందితో ఇంటింటా ప్రచారం నిర్వహించిన వీరేష్‌కు భారీ ప్రజాభిమానంతో మద్దతు లభించింది.మాజీ సర్పంచ్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో 300కి పైగా మహిళలు, పురుషులు, యువత భారీగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్ట వాణి వీరేష్‌తాను మాజీ ఉపసర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామంలో బసౌకర్యం, వీధిదీపాలు, లైట్ల సమస్యలు పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి మరలా సేవ చేసే అవకాశం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.గ్రామ ప్రజలు కూడా మీడియాతో మాట్లాడుతూ వీరేష్ సేవాభావం, గ్రామ అభివృద్ధి పట్ల చూపిన కృషిని గుర్తించి, ఈసారి సర్పంచ్‌గా గెలిపించాలని అభిప్రాయపడ్డారు.ఇక పోతారం గ్రామం నుంచి ఎనిమిది వార్డుల వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు.

ఫస్ట్ వార్డ్: కత్తి నరేష్
సెకండ్ వార్డ్: కుక్కల స్వరూప
థర్డ్ వార్డ్: కుమ్మరి సత్యనారాయణ
ఫోర్త్ వార్డ్: చెలిమెల అంజాగాడు
ఫిఫ్త్ వార్డ్: సంకి నవీన్
సిక్త్ వార్డ్: మస్కూరి లావణ్య
సెవెంత్ వార్డ్: ముంయడి శ్రీలత
ఎయిత్ వార్డ్: చెలిమెల శ్రీహరి గౌడ్

పోతారం పంచాయతీ ఎన్నికల హడావుడిలో పుట్ట వాణి వీరేష్ ప్రచారం ఊపందుకుంది.

# గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజలకు నమస్కారం

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి శీను



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,7,(నగరనిజం): రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యుల వంటి బాధ్యతాయుతమైన పదవులకు యువతకు అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాము. అవినీతిపరులకు అవకాశం ఇవ్వకుండా,గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి వాటిని పరిష్కరించే సామర్థ్యం ఉన్న నిజాయితీ గల నాయకులను ఎన్నుకోవాలి.అలాగే, మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు పేర్కొన్నట్లుగా, భారతీయ జనతా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తే ఎంపీ నిధుల నుండి రూ.25 లక్షలు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి సహాయపడుతామని హామీ ఇచ్చారు. ఇది ప్రధానంగా గ్రామాల యువతకు మంచి అవకాశం.ఇప్పటికే గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా అత్యధికమని తెలియజేశారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు లోనుకాకుండా, ఓటు అనే శక్తివంతమైన ఆయుధంతో మెరుగైన సమాజాన్ని నిర్మిద్దామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిజెపి సీనియర్ నాయకులు కమ్మరి శీను అన్నారు.

# పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం




**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్ , 7,(నగరనిజం): తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర నూతన కమిటీ సమావేశం హైదరాబాద్ నాగోల్ లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొని కార్యాచరణ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల నియమితులైన నూతన జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.**

# మల్లాపూర్‌లో కత్తెర గుర్తు ప్రచారం జోరు



**షాద్ నగర్, 7 డిసెంబర్ (నగర నిజం):కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సర్వి గారి చెన్నారెడ్డి మద్దతుగా కత్తెర గుర్తుకు ఓటేయాలని మహిళలు, యువత, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామ ప్రజలను పలకరిస్తూ సర్విగారి చెన్నారెడ్డిని గెలిపించాల్సిన అవసరాన్ని వివరిస్తూ మాట్లాడారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థి పనిచేస్తారని తెలిపారు. తాగునీరు, రహదారులు, కాలువలు, గ్రామంలో ఆవశ్యకమైన సంక్షేమ పథకాల అమలు కోసం కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఎమ్మెల్యే పర్యటనకు గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రచారంలో మహిళలు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.**

# మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం సంఘం అధ్యక్ష పీఠం గౌడీ అమర్నాథ్ కైవసం




కూకట్పల్లి డిసెంబర్ 07,(నగర నిజం ప్రతినిధి) :మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం మహేశ్వర సంఘం (2025-27) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బాలానగర్‌లోని రాజు కలనీ జిహెచ్‌ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఉత్తేజభరిత వాతావరణంలో జరిగాయి. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా పెద్ద సంఖ్యలో సంఘం సభ్యులు తరలిరావడంతో పోలింగ్ కేంద్రం సందడిగా మారింది. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బాల సిద్దయ్య, అడ్వైసర్ పురం శివశంకర్, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజశేఖర్ పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రధాని ఎన్నిక అధికారిగా వ్యవహరించారు.హోరాహోరీ పోరు, 56 ఓట్ల తేడాతో విజయం:సంఘంలో మొత్తం 480 కుటుంబ ఓట్లు ఉండగా, 321 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం మొత్తం రేండు ప్యానెళ్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోరులో బాలానగర్ నివాసి గౌడీ అమర్నాథ్ నేతృత్వంలోని ప్యానెల్ విజయం సాధించింది. అమర్నాథ్ తన సమీప ప్రత్యర్థి అయిన బొబ్బిలి రమేష్ పై 56 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మాదరి రవి శేఖర్ 164 ఓట్లతో గెలుపొందారు. అనంతరం ఎన్నికల అధికారి గౌడీ అమర్నాథ్‌తో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

**• సభ్యుల సంక్షేమమే లక్ష్యం: గౌడీ అమర్నాథ్**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గౌడీ అమర్నాథ్ మాట్లాడుతూ... ఎన్నికలలో పాల్గొని తనను బలపరిచిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మాలజంగం మహేశ్వర సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమని అమర్నాథ్ ఈ సందర్భంగా కోరారు.

# గాజీపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీ గెలిపించాలని విన్నవించిన అభ్యర్థి తలారి సుశీల వీరప్ప



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7::: వికారాబాద్ జిల్లా గాజీపూర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తోడ్పాటునందిస్తానని గాజీపూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తలారి సుశీల వీరప్ప అన్నారు. గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచిగా అవకాశం ఇస్తే ప్రఉంగరం గుర్తుపై జలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని తలారి సుశీల వీరప్ప ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి మైసని కళ్యాణి ప్రశాంత్ ను గెలిపించండి



గజ్వేల్ మండలం, డిసెంబర్, 7,(నగర నిజం): బయ్యారం గ్రామ స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మైసని కళ్యాణి ప్రశాంత్ ను ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు ప్రజాసేవ చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా యొక్క గుర్తు ఉంగరం గుర్తుకు,మా వార్డు సభ్యుల గుర్తుల మీద ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని గ్రామ ప్రజలను కోరారు.

# కాంగ్రేస్ కార్యకర్తలను సర్పంచ్ లను చేయడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7:::కాంగ్రేస్ కార్యకర్తలను సర్పంచ్ లను చేయడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.ఈ సందర్బంగా వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలంలోని బండమీది పల్లి గ్రామంలో ఏర్పాటు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నత్తి కృష్ణ, తట్టేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారాయణ గౌడ్, జైరాం తాండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎం. నగీనా, ఓంమ్లా నాయక్ తాండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుమిత్ర రాథోడ్ కు మద్దతుగా, వారి వారి గ్రామాలలో ప్రచారం నిర్వహించి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు...ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారసింగ్, పెద్దమూల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, మల్లేశం ఉప్పరి,పి మహిపాల్ రెడ్డి, లొంక నర్సింలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పరికిబండ అభివృద్ధికి బ్యాట్ గుర్తు ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ పిలుపు

- గ్రామాభివృద్ధే లక్ష్యం బ్యాట్ గుర్తుకు భారీ మద్దతు!
- పరికిబండలో అభివృద్ధి శంఖారావం౹ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మణ్ సింగ్
- సేవా కార్యక్రమాలతో ముందుకు౹ బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని లక్ష్మణ్ సింగ్ విజ్ఞప్తి
- పరికిబండలో నామినేషన్ వేడుక సందడి౹ లక్ష్మణ్ సింగ్‌కు భారీ జనవోహనీ
- 'బ్యాట్' ఓటుతో గ్రామాన్ని మలుద్దాం౹ సర్పంచ్ అభ్యర్థి మోతిబాయి లక్ష్మణ్ సింగ్
- వెలుగులు, నీరు, రోడ్లు పరికిబండలో అభివృద్ధి హామీ౹ లక్ష్మణ్ సింగ్
- పరికిబండ అభివృద్ధికి బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి: ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్.





మెదక్ బ్యూరో: నగర నిజం : మనోహరాబాద్: పరికిబండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన ఠాగూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ నామినేషన్ దాఖలు కార్యక్రమం గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామాభివృద్ధికి తమకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పీటిసి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పూల అర్జున్‌తో పాటు గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ ర్యాలీకి విశేష స్పందన లభించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇంకా ప్రజలకు అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ఎల్ఈడిస్ట్రీట్ లైట్ల ఏర్పాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల సీసీ రోడ్ల మరమ్మత్తులు మంచినీటి సరఫరా బలోపేతంస్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు బోర్వెల్ మరమ్మత్తులు మరియు నీటి సేవా కార్యక్రమాలుస్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, రెగ్యులర్ హెల్త్ క్యాంపులు దేవాలయాల అభివృద్ధి కులవృత్తులకు ప్రోత్సాహం గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ చెత్త సేకరణ కోసం డస్ట్ బిన్ల ఏర్పాటు ప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహకాలు, గ్రంథాలయ సామాగ్రి అందజేత ఈ పనులన్నీ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తాయని ఆయన పేర్కొన్నారు. "ఈ నెల 14న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే పోలింగ్‌లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక పాదాభివందనం," అని లక్ష్మణ్ సింగ్ మీడియాతో అన్నారు.

# ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి కాసమల్ల శ్రీనివాస్ ను గెలిపించండి



గజ్వేల్ మండలం, డిసెంబర్, 7,(నగర నిజం): ధర్మా రెడ్డి పల్లి గ్రామ స్థానిక సంస్థ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసమల్ల శ్రీనివాస్ ను ఉంగరం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించినందుకు బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ ,మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ పిఏసిఎస్ చైర్మన్ జేజేల వెంకటేశం గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తూ గ్రామ ప్రజలకు ప్రజాసేవ చేయడమే నా జీవిత లక్ష్యమని, అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా యొక్క గుర్తు ఉంగరం గుర్తుకు,మా వార్డు సభ్యుల గుర్తుల మీద ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలవాలని గ్రామ ప్రజలను

# మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసిన సర్పంచ్ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య ముదిరాజ్



కుకునూరు పల్లి మండలం, డిసెంబర్,7,(నగరనిజం): గజ్వేల్ లోని యస్ యం గార్డెన్ లో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ని కలసి ఆశీర్వాదం తీసుకున్న కుకునూరుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇండ్ల లలిత కనకయ్య ముదిరాజ్. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి నూకల సాయిరాం "కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి"

- గ్రామాభివృద్ధే లక్ష్యం: నూకల సాయిరాం అభివృద్ధి హామీలు ప్రకటింపు
- కత్తెర గుర్తుకు మద్దతు ఇవ్వాలని గ్రామ ప్రజలకు నూకల సాయిరాం విజ్ఞప్తి
- కొండాపూర్‌లో అభివృద్ధి సంకల్పం ప్రకటించిన సాయిరాం
- పోలింగ్ రోజు కత్తెర గుర్తుకు ఆశీర్వాదం కావాలని నూకల సాయిరాం పిలుపు.



మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్: మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నూకల సాయిరాం కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే పలు కార్యక్రమాలను వివరించారు. సాయిరాం హామీలు:ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ఏర్పాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల సీసీ రోడ్ల మరమ్మత్తులు మంచినీటి సరఫరా బలోపేతం స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు బోర్వెల్ మరమ్మత్తులు, నీటి సేవా కార్యక్రమాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, రెగ్యులర్ హెల్త్ క్యాంపులు దేవాలయాల అభివృద్ధి కులవృత్తులకు ప్రోత్సాహం గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ చెత్త సేకరణ కోసం డస్ట్‌బిన్‌ల ఏర్పాటు ప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహకాలు, గ్రంథాలయ సామాగ్రి అందజేత"ఈ నెల 14న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే పోలింగ్‌లో కత్తెర గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి" అని కోరుతూ, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి శిరస్సువంచి పాదాభివందనం తెలిపారు.

# ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ అభ్యర్థి

- ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి: చిర్ల అనుష భాస్కర్ యాదవ్



మెదక్ బ్యూరో : నగర నిజం :మనోహరాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి చిర్ల అనుష భాస్కర్ యాదవ్ ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్రామానికి అవసరమైన పనులను వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభ్యర్థి పేర్కొన్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు:ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలసీసీ రోడ్ల మరమ్మత్తులు మంచినీటి సరఫరా బలోపేతం యువతకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు బోర్వెల్ మరమ్మత్తులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు దేవాలయాల అభివృద్ధి కులవృత్తులకు ప్రోత్సాహం పంచాయతీ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ చెత్త సేకరణ కోసం డస్ట్‌బిన్ల ఏర్పాటు ప్రతిభావంతులైన యువతకు ప్రోత్సాహకాలు, గ్రంథాలయ సామాగ్రి పంపిణీ ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ అభ్యర్థులు పాశం మహిపాల్ యాదవ్, కేశపోయిన నర్సింగ్ యాదవ్, ఇమాపురం శివకుమార్ గౌడ్, గంగయ్య యాదవ్, సందీప్ యాదవ్, నరసింహులు యాదవ్, వెంకటకృష్ణ, హిమాపురం జగన్ గౌడ్ నామినేషన్లు కూడా దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి గాజీపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.!

- సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల హేమలతలి



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7:::అవకాశం ఇస్తే గాజీపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల హేమలత అన్నారు. పెద్దేముల్ మండలం గాజిపూర్ గ్రామంల గ్రామస్తులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ ను మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాలలో ముందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ న్యాయం చేసే విధంగా పాలన చేస్తానని పేర్కొన్నారు. అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ లైబ్రరీస్"పై జాతీయ సెమినార్ విజయవంతం







హైదరాబాద్, డిసెంబర్7, (నగర నిజం): నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం హాస్పిటాలిటీ మేనేజ్మెంట్, తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ సహకారంతో గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ క్యాంపస్ లో "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ ఫ్యూచర్ లైబ్రరీస్" అనే అంశంపై ఒకరోజు జాతీయ సెమినార్ విజయవంతంగా జరిగింది. ఈ సెమినార్‌ను కన్వీనర్ డాక్టర్ ఎన్. యాదగిరి నిర్వహించారు. సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా లైబ్రరీలు సేవలను అందించాల్సిన అవసరాన్ని వేడుకున్నారు. లైబ్రరీలను "అభ్యాస దేవాలయాలు"గా అభివర్ణించిన ఆయన, ఖచ్చితమైన సమాచారాన్ని పౌరులకు చేరవేసే విషయంలో లైబ్రేరియన్ల పాత్ర అపారమని చెప్పారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ స్వాగత ప్రసంగంలో, సమాజంలో జ్ఞానవంతులైన పౌరులను తీర్చిదిద్దడంలో లైబ్రేరియన్లు కీలక భాగస్వాములని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఇన్ఫర్మేటిక్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ ఎన్.వి. సత్యనారాయణ, డిజిటల్ పరివర్తనం, డేటా ఆధారిత లైబ్రరీ సేవలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న వినూత్న పద్ధతులపై నిపుణుల అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎన్. లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిని సత్కరించి, రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి సంఘం చేస్తున్న కృషిని వివరించారు. ఈ సదస్సులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ డిప్యూటీ లైబ్రేరియన్ ఇరన్న షెట్టర్, ఇంగ్లీష్ మరియు ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హైదరాబాద్ లైబ్రేరియన్ డాక్టర్ క్షేమ ప్రకాశ్, ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఏ.ఎస్. చక్రవర్తి వంటి నిపుణులు ప్రసంగించారు. ఆధునిక లైబ్రరీలలో సాంకేతిక ధోరణులపై ప్యానెల్ చర్చ ఆకర్షణీయంగా సాగింది. సెమినార్‌లో 100 మందికి పైగా లైబ్రరీ నిపుణులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపులో సర్టిఫికేట్‌ల పంపిణీ జరగగా, కన్వీనర్ డాక్టర్ యాదగిరి ధన్యవాదాలు తెలిపారు. సెమినార్ విజయవంతం కావడానికి సహకరించిన వక్తలు, ప్రముఖులు, పాల్గొన్నవారికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# కందనెల్లి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విన్నవించిన సర్పంచ్ అభ్యర్థి జె. జైసింగ్





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 7::: వికారాబాద్ జిల్లా కందనెల్లి తండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు తోడ్పాటునందిస్తానని కందనెల్లి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి జైసింగ్ అన్నారు. గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. సర్పంచిగా అవకాశం ఇస్తే కత్తెర గుర్తుపై ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎలాంటి ఆపద వచ్చిన ముందుండి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని జె. జైసింగ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

నగరనిజం
8సోమవారండిసెంబర్,2025

# నాగోల్ లో ఘనంగా ‘వి 4 ఈవెంట్స్ 2025’

**తంబోలా గేమ్, లక్కీడ్రా విజేతలకు సిల్వర్ అండ్ గోల్డ్ కాయిన్స్ అందజేత**



ఎల్బీనగర్, డిసెంబర్ 7, (నగర నిజం): నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న ‘వి 4 ఈవెంట్స్ 2025’ ఫ్యాషన్, ఫుడ్, ఫన్ ఫెస్టివల్‌కు ప్రజలు భారీగా హాజరవుతున్నారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ వేడుకలో చివరి రోజున 140 కి పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి, పిండి శిరీష రెడ్డి, కొత్త కాపు శశిరేఖ రెడ్డి తెలిపారు. కిడ్స్ జోన్, ఫుడ్ స్టాల్స్, లక్కీ డ్రాలో సిల్వర్ కాయిన్స్, హోమ్ అప్లయెన్సెస్ వంటి బహుమతులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఇవాళ ప్రత్యేక ఆకర్షణగా ‘విశిష్ట గోల్డ్ అండ్ డైమండ్స్’ చైర్మన్ పాలబట్ల ఆనంద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన తంబోలా గేమ్‌లో ముఖ్య అతిథిగా “రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ పోరెడ్డి కవిత రెడ్డి” “ బిజెపి సీనియర్ నాయకురాలు ఉప్పల రాజ్యలక్ష్మి” పాల్గొని గెలిచిన 10 మంది కస్టమర్లకు సిల్వర్, గోల్డ్ కాయిన్స్‌తో పాటు ప్రత్యేక గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఫెస్టివల్‌ను విజయవంతం చేశారు.

## దిగ్విజయంగా జయించు మినిస్ట్రీస్ 19వ వార్షికోత్సవ వేడుకలు, క్రిస్మస్ వేడుకలు





మనసురాబాద్/నగర నిజం: మనసురాబాద్ పరిధి సరస్వతి నగర్ లోని జయించు మినిస్టర్స్ 19వ వార్షికోత్సవ వేడుకలు, క్రిస్మస్ వేడుకలు వ్యవస్థాపకులు పాస్టర్ జార్జ్ గ్రేస్ కుమారి ఆధ్వర్యంలో శనివారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా ఎల్బీనగర్లోని రివైవ్ చర్చ్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజెస్ పాల్గొని చక్కని ఉపమానాలతో సువార్తను అందించి ఆ యేసు గొప్పతనాన్ని వివరించారు. జయించు మినిస్ట్రీస్ నిర్వాహకులు ఇలాగే ప్రతిఏటా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వాళ్లకి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ హనరెబుల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ బిషప్ డాక్టర్ ఎంఎస్ దయానంద్ పాల్గొని సువార్త అందించారు. ఆ యేసు దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. అట్లాగే బిషప్ నూనె వినోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జయించు మినిస్టర్స్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వ్యవస్థాపకులు గ్రేస్ కుమారి మాట్లాడుతూ గత 19 ఏళ్ల నుండి ఇక్కడ వార్షికోత్సవ వేడుకలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం గుడ్ షెఫర్డ్ ఆర్ఫనేజ్ నుండి చిన్నారులు ఇక్కడికి విచ్చేసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారని, ఆ తర్వాత చర్చి నుండి వారికి బట్టలు పంపిణీ ప్రేమ విందు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చివరిలో కేక్ కట్టింగ్ కూడా చేశామని, ప్రేమ విందు కూడా అందించామని అన్నారు. ఈ వేడుకలను ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏబి ప్రసాద్, దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుమ సమాజ ఐక్యతకు పిలుపునిచ్చిన కుండె వెంకటేష్ కురుమ

తెలంగాణ, 7 డిసెంబరు, (నగర నిజం):జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులకు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుండె వెంకటేష్ కురుమ సందేశం విడుదల చేశారు. బరిలో ఉన్న కురుమ అభ్యర్థులు తప్పకుండా గెలవాలని బీరప్ప స్వామి ఆశీర్వాదాలు ఉండాలని కోరారు. కురుమ అభ్యర్థులు పోటీ చేస్తున్న ప్రాంతాల్లో పార్టీ పక్షపాతాలు పక్కనపెట్టి అన్ని కురుమ సోదరులు ఐక్యంగా కురుమ అభ్యర్థులకు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ చైతన్యం ఇక్కడి నుండే ప్రారంభం కావాలని, ప్రతి ఓటు కురుమ సమాజ బలోపేతానికి దోహదపడాలన్నారు. పోటీలో కురుమ అభ్యర్థులు లేకుంటే తమ తమ పార్టీ అభిప్రాయాలను అనుసరించవచ్చని, అయితే పోటీ లో కురుమ అభ్యర్థులు ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి సందేహం లేకుండా కురుమ అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కురుమ కుల ఐక్యతను ఈ ఎన్నికల్లో మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కురుమ యువ చైతన్య సమితి నాయకులు ఈ పిలుపును ప్రతి గ్రామంలోని కురుమ కుటుంబాలకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కురుమ అభ్యర్థి పోటీ లో ఉంటే తన ఓటు కురుమలకు వేస్తానని కుండె వెంకటేష్ కురుమ పేర్కొన్నారు. కురుమల రాజకీయ ఎదుగుదలే తమ ప్రధాన లక్ష్యమని, ఈ ఎన్నికల్లో కురుమ యువ చైతన్య సమితి సైనికులంతా సహకరించాలని ఆయన అభిలషించారు.



## చౌహాన్ హాస్పిటల్లో ప్రజలకు అందుబాటులో కార్డియాలజీ ల్యాబ్ ప్రారంభం




బడంగ్పేట్ డిసెంబర్ 7 (నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోగల చౌహాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ కార్డియాలజీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి . ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే కొత్తగా ల్యాబ్ ప్రారంభించి చికిత్స అందజేయాలనుకుంటున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సరైన చికిత్స అందుబాటులో లేక చాలామంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అటువంటి వారికి ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.